# ప్రెస్‌నోట్

## ఫిబ్రవరి 4, 5, 6, 7 తేదీల్లో డాక్టర్ బి.ఆర్.ఏ.యు బిటెక్, ఎం.సి.ఏ స్పాట్ అడ్మిషన్లు.

ఎచ్చర్ల, ఫిబ్రవరి 3, 2022: డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో బి.టెక్, ఎంసిఏ కోర్సుల్లో ఖాళీగా వున్న సీట్లలలో ప్రవేశాలు జరిపేందుకు ఈనెల 4 నుంచి 7 వతేదీ వరకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నామని విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సిహెచ్.ఎ. రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్‌లో 61 సీట్లు, ఎంసిఏలో 14 సీట్లు భర్తీ కావలసి వుందని ఆయన చెప్పారు. విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో సిఎస్ఇ, ఇసిఇ, మెకానికల్ ఇంజనీరింగ్ కోర్సులలకు, ఎంసిఏ కోర్సుకు ఈ స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈనెల 4 వతేదీ నుంచి ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుంచి సాయింత్రం 4 గంటల వరకు ఇంజనీరింగ్ కళాశాలలో ఈ స్పాట్ అడ్మిషన్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఎ.పి.ఇ.ఎ.పి సెట్ 2021 పరీక్షలో అర్హత పొందిన వారు స్పాట్ అడ్మిషన్‌ల ద్వారా బిటెక్ కోర్సుల్లో చేరవచ్చని అన్నారు. ఎ.పి.ఐ.సెట్ 2021లో అర్హత పొందిన స్పాట్ అడ్మిషన్ ద్వారా ఎంసిఏ కోర్సుల్లో చేరవచ్చని చెప్పారు. బిటెక్, ఎంసిఏ కోర్సుల్లో ప్రవేశం పొందగోరిన అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్‌లతో స్పాట్ అడ్మిషన్‌కు హాజరు కావాలన్నారు.

ఎ.పి.ఇ.ఎ.పి సెట్ 2021, ఎ.పి.ఐ.సెట్ 2021 ప్రవేశ పరీక్షలు రాయని అభ్యర్థులు కూడా బిటెక్, ఎంసిఏ స్పాట్ అడ్మిషన్‌లకు హజరు కావచ్చని ఆయన తెలిపారు. అయితే తొలి ప్రాధాన్యం ప్రవేశ పరీక్ష ద్వార అర్హత పొందిన అభ్యర్థులకు ఇస్తామని, మిగిని సీట్లలలో ఇంటర్మీడియట్ విద్యార్హత వున్న వారికి బిటెక్ సీటు, మేథమెటిక్స్‌తో డిగ్రీ విద్యార్హత వున్నవారికి ఎంసిఏ సీట్లు కేటాయిస్తామన్నారు. అర్హులైన అభ్యర్థులకు సర్టిఫికేట్‌ల పరిశీలన పూర్తయిన తరువాత సీట్లు కేటాయిస్తామన్నారు. ఈ కోర్సుల్లో చేరేందుకు ఆసక్తి గల అభ్యర్థులు స్పాట్ అడ్మిషన్‌లను ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. బిటెక్, ఎంసిఏ కోర్సుల వివరాలు, అడ్మిషన్‌ల వివరాలకోసం సంబంధిత విభాగాల కో ఆర్డినేటర్లలను సంప్రదించాలని ఆయన సూచించారు. బిటెక్ సిఎస్‌సి, ఎంసిఏ కోర్సుల వివరాల కోసం పి. రామకృష్ణరావు ఫోన్ నెంబరు 9491445975, బిటెక్ ఇసిసి కోర్సు వివరాల కోసం సిహెచ్ శ్రావణి ఫోన్ నెంబర్ 6302240318, మెకానికల్ ఇంజనీరింగ్ కోర్సు అడ్మిషన్ వివరాల కోసం సిహెచ్. విజయభారతి ఫోన్ నెం. 8555941292 లలో సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సిహెచ్.ఎ.రాజేంద్ర ప్రసాద్ తెలిపారు.

కో ఆర్డినేటర్, మీడియా రిలేషన్స్ విభాగం,
డాక్టర్ బి.ఆర్.ఎ.యు. శ్రీకాకుళం